# ముత్యాలమ్మ అమ్మవారి జాతరలో మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**అనంతగిరి ఆగస్టు 16, వుదయం**

మండల పరిధిలోని చనుపల్లి, అమీనా బాద్ గ్రామాల్లో నిర్వహించిన ముత్యాలమ్మ జాతర మహోత్సవాల్లో కోదాడ మాజీ శాసన సభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, గ్రామ దేవతలైన ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి, చెరువులు, కుంటలు నీటితో నిండి, పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు కూలీలు, గ్రామీణ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ దేవతల జాతరలు మన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, తరతరాలుగా వస్తున్న పండుగలను గ్రామ ప్రజలు ఐక్యతతో నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. జాతర సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, ప్రజల మధ్య సోదర భావం బలపడాలని ఆకాంక్షించారు.

# దాతల సహకారం మరువలేనిది



- పేద విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం సంతోషకరం

**చర్ల, ఆగస్టు 16: (వుదయం ప్రతినిధి)**

ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. మండల కేంద్రానికి చెందిన బుక్‌స్టాల్ యజమాని స్వర్గీయ చిల్లంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి అనంతలక్ష్మి, కుమారులు కోటేశ్వర రావు, వెంకటసాయి, కుమార్తె కటకం విజయ లక్ష్మి చర్లలోని కొమరం భీం విద్యార్థి నిలయానికి రెండు క్వింటాళ్ల బియ్యం, విద్యార్థులకు భోజనం, పండ్లను వితరణగా అందించారు. ఈ సందర్భంగా నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆశాలత మాట్లాడుతూ.. ఆదివాసీ విద్యార్థుల ఉన్నతికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆదివాసీలకు విద్య, వైద్య సదుపాయాలు అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. మారుమూల గ్రామాలు, కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటల్లోనూ ముందుండటం హర్షణీయమన్నారు. శుభ, అశుభ కార్యక్రమాలు, జన్మదిన వేడుకల్లో ఆడంబరాలకు వెళ్లి డబ్బు వృథా చేయకుండా, ఆ మొత్తాన్ని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అందించడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

దాతలు అందిస్తున్న సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాలత ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, సాగర్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, తోలెం రామకృష్ణ, కాంకేర్ మాజీ సర్పంచ్ మజ్జ శోభారాణి, శబరి బాలికా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## క్రాంతి కుమార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



**అశ్వారావుపేట, ఆగస్టు 16, (వుదయం ప్రతినిధి)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయగూడేం నకు చెందిన జుజ్జూరపు క్రాంతి కుమార్ ను సాలువ కప్పి ఘనంగా సన్మానించిన మండల టిఆర్ఎస్ నాయకులు. వివరాల్లోకెళితే తెలంగాణ రాష్ట్ర సిఐడి డిపార్ట్మెంట్లో ఫోరాన్సిక్ సైంటిస్ట్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా జుజ్జూరపు క్రాంతి కుమార్ ను శాలువా కప్పి సన్మానం చేసిన బీ ఆర్ ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్ నాగశేష్ పద్మ , 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ ఉదయ్ జ్యోతి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి ఉన్నత స్థాయి ఉద్యోగం సంపాదించడం అశ్వారావుపేట కి గర్వకారణం అని, పేద మధ్య తరగతి ప్రజలందరికీ సద్వి ఆయుధమని ప్రతి ఒక్కరు కూడా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సత్యవరపు సంపూర్ణ , జోత్స్నా బాయ్, తగరం జగన్నాథం,సోమని శివ శంకర్ ప్రసాద్ , సంగీత వీర్రాజు,మోటూరి మోహన్, జుజ్జూరపు రాంబాబు, ఆరేపల్లి గోవింద్ ,తగరం హరి, బొడ్డుపాటి ఉదయ్, గంధమానంద్, ఎస్కే రఫీ ,జుజ్జూరపు అప్పారావు, వెంకటేశ్వరరావు, నార్లపాటి అనిల్ తగరం శ్రీను సుబ్బారావు శివ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్న ఆర్కేపీ ఆటో యూనియన్



- ఆటో ఓనర్లు, డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- యూనియన్ పట్టణ అధ్యక్షుడు సంపత్ యాదవ్

**మంచిర్యాల /రామకృష్ణాపూర్/ ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి)**

ఆటో ఓనర్లు, డ్రైవర్ల ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24న రాష్ట్ర ఆటో యూనియన్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు మద్దతుగా రామకృష్ణాపూర్ (ఆర్కేపీ) ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎనగంటి సంపత్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ లో ఆటో యూనియన్ నాయకులు వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంపత్ యాదవ్ మాట్లాడుతూ ఆటో ఓనర్లు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.ఆటో రంగానికి సంబంధించిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఆటో డ్రైవర్ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ల ఐక్యతను చాటి, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు సంఘటితంగా ముందుకు సాగాలని కోరారు.వాల్ పోస్టర్ల విడుదలలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు పాక అంజయ్య, ప్రధాన కార్యదర్శి జీడీ రవి, కుర్రె ఓదెలు, అలుక పున్నం, పుట్ట మధు, ట్రెజరర్ కుంసోత్ సీతారాం, ముల్కల నర్సన్న, రవి తదితర ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అర్జున్**

**దమ్మపేట ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు రాష్ట్రంలో నిరుపేదలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని, ఈ పథకాలను కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా హక్కు కల్పించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం సిఐటియు మండల కమిటీ సమావేశం బత్తుల శ్రీను అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కళ్యాణ్ లక్ష్మి పథకం విషయంలో హైకోర్టు తీర్పు వెలువడిందని, కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఇప్పటికే నిలిచిపోవడం వలన పెట్టుకున్న దరఖాస్తులకు పేమెంట్ విడుదల కాక లబ్ధిదారులు ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పేద ప్రజలకు అమలు జరుగుతున్న ఈ పథకాలకు ఆర్థిక భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాజ్యాంగబద్ధహ క్కు కల్పించి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేయాలని,ఎన్నికల హామీ మేరకు ఈ పథకాలకు డబ్బులు పెంచి తులం బంగారం ఇవ్వాలని పేదలకు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, మండల నాయకులు కొలూరి రామకృష్ణ,సత్యవతి, విక్రమ్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**మండల అభివృద్ధి అధికారి పి.శ్రీనివాసులు**

**రాయపర్తి, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి పాక శ్రీనివాసులు కోరారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

## దామరచర్ల మండల మాజీ వైస్ ఎంపిపీ కటికం సైదిరెడ్డిని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 16**

నల్గొండ జిల్లా దామచర్ల మండలం లో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం దామరచర్ల మండల కేంద్రంలోని తన స్వగృహంలో కోలుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎండి యూసుఫ్, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హతి రామ్ నాయక్ , కుందూరు వీర కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ఆర్ సైదులు, కొండారపు బ్రదర్స్, రామ్ రెడ్డి ,రామ్ రెడ్డి, బాల సత్యనారాయణ, అన్విరెడ్డి, లావూరి శ్రీను, కందుల నాగిరెడ్డి, పర్వానాయక్, మలావత్ రవీందర్, వినోద్ నాయక్, రఫీ బాయ్, నాయుడు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ



**సూర్యాపేట ఆగస్టు 16: వుదయం ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 48వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆహ్వానం మేరకు శ్రీ కోట మైసమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలవడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనదని తెలిపారు.

అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం, సౌభాగ్యం వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతో పాటు నియోజక వర్గం మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. ప్రజలందరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సర్వోత్తమ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ ఈర్ల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,మన్నెం అరుణ మల్లేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చెంచల నిఖిల్, అబ్బాస్, గుగులోత్ నాగు నాయక్, పడిదల రవి, గుణగంటి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి నరసయ్య ప్రథమ వర్ధంతి రోజున ఘన నివాళి

**వరంగల్, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) :**

కరీమాబాద్‌లోని సాయిరాం వీధిలోని నివాసంలో దాడి నరసయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, భావోద్వేగాల నడుమ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ (AITUC అనుబంధం) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హాజరై నరసయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసయ్య అందించిన సేవలను, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, దాడి నరసయ్య పెద్ద కుమారుడు దాడి జగదీశ్వర్, చిన్న కుమారుడు దాడి మాధవరావు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులకు ఆశీర్వాదం

- మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు , పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ గౌడ్

**పర్వతగిరి , ఆగస్టు 16 ( వుదయం ప్రతినిధి ):**

వరంగల్ ములుగు రోడ్ సమీపంలోని వెంకటేశ్వర గార్డెన్ లో చింతనెక్కొండ నివాసి గొర్ల వెంకటేశ్వర్లు కూతురు వివాహ వేడుకలో మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు ,పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ గౌడ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన దీవించారు.వారి వెంట మాజీ ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాటి శాంతి వ్రతం రావు , రఘు , పల్లెపాటి ప్రభాకర్ రావు ,కోలా నారాయణ, మాజీ ఎంపీటీసీ సుభాషిని సుధాకర్ రావు రమేష్, సోషల్లి డైరెక్టర్ సుధీర్ , శ్రీధర్ , మాజి జిల్లా పరిషత్ సభ్యులు మహమ్మద్ సర్వర్ మాజీ సర్పంచ్ గొర్ల మల్లయ్య గ్రామ పెద్దలు మార్కండేయ తదితరులు పాల్గొన్నారు



## ఖానాపురం విద్యార్థులు కరాటేలో గిన్నిస్ బుక్ రికార్డు



**కరాటే మాస్టర్ జోషి రచ్చ శీనుబాబు**

**ఖానాపురం, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):**

చెన్నైలోని థామస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియం నందు వరల్డ్ కరాటే అసోసియేషన్ వారు ఆదివారం నిర్వహించిన కరాటే లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ కరాటే పోటీలో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు పేరాల అంజన రావు. బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్, ఉప్పు హనీ బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ లో ఇరువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కరాటే లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధించి గిన్నిస్ బుక్ రికార్డుకు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ జోషి రచ్చ శీనుబాబు తెలిపారు. కరాటే లో గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన విద్యార్థులకు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున గ్రామస్తులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు.

## మందమర్రిలో కళ్యాణిఖని ప్రెస్ క్లబ్ ఏర్పాటు



- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి
- క్లబ్ అధ్యక్షులు పార్వతి రాజేష్ కుమార్

**మంచిర్యాల /మందమర్రి ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి )**

మందమర్రి పట్టణంలో స్థానిక పాత్రికేయుల ఐక్యత, సంక్షేమం లక్ష్యంగా నూతనంగా 'కల్యాణిఖని ప్రెస్ క్లబ్' ఆవిర్భవించింది. పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్‌తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా పార్వతి రాజేష్, జనరల్ సెక్రటరీగా రామ్ వేణు, కోశాధికారి తెల్ల విజయ్ కుమార్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు. గౌరవ సలహాదారు: కనపర్తి రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్: కొమ్ము రాజేష్‌వైస్ ప్రెసిడెంట్లు:మదాసు కుమార్.గరిగే సుమన్ ఎగుడ రాయ మ ల్లు. జాయింట్ సెక్రటరీలు:మాసు రాకేశ్. కంది రాజేశంకాగితపు శ్రీనివాస్ లీగల్ అడ్వైజర్: అడిచెర్ల నాగేందర్ పీఆర్వో / క్లబ్ ఇంచార్జి: బీరం రవి ఎగ్జిక్యూటివ్ మెంబర్: జీవన్ కుమార్‌నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. మందమర్రిలో కొత్త ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడంపై తోటి పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 16( వుదయం. ప్రతినిధి)**

చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అనంతరం పూజలు నిర్వహించారు.

## వడ్లకొండ లో పోచమ్మ తల్లికి ఘనంగా బోనం, నైవేద్యం తో సమర్పణ

**వడ్లకొండ గ్రామ సర్పంచ్ డెక్క సునీత, కుమారస్వామి**

**పర్వతగిరి , ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):**

పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలోని పాడిపంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలు సుఖ సంతోషంగా ఉండాలని గ్రామస్తులతో కలిసి గ్రామ సర్పంచ్ డెక్క సునీత – కుమారస్వామి పోచమ్మ (ముత్యాలమ్మ) తల్లిని దర్శించుకొని కొబ్బరి కాయ కొట్టి, కొన్ని, యాట పోతులను బలిచ్చి బోనం నైవేద్యమును సమర్పించి గ్రామాన్ని చల్లగా చూడాలని సకాలంలో వర్షాలు కురిసి పాకాల సరస్సు నిండి ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సరిపడా నీరు త్వరగా రావాలని పోచమ్మతల్లిని కోరుకున్నట్లు గ్రామ సర్పంచ్ డెక్క సునీత – కుమారస్వామి , మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి – కుమార్ ,ఉప సర్పంచ్ బాల్లే రాజు గ్రామ పెద్దలు తెలిపారు.

అనంతరం గ్రామంలోని మహిళలు నైవేద్యం తయారు చేసుకుని బోనం ఎత్తుకొని గ్రామంలోని ముత్యాలమ్మ పోచమ్మ తల్లి గుడి వద్దకు వెళ్లి భోనం నైవేద్యం తల్లికి సమర్పించి గ్రామాన్ని మా కుటుంబాన్ని చల్లగా చూడాలని తల్లిని కోరుకున్నట్లు మహిళలు ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి – కుమార్ ,ఉప సర్పంచ్ బాల్లే రాజు , వార్డు సభ్యులు విశ్వకర్మలు, వివిధ కుల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలి

**పర్వతగిరి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు**

**పర్వతగిరి , ఆగస్టు 16 ( వుదయం ప్రతినిధి ):**



పర్వతగిరి మండల కేంద్రంలో పేద, మధ్య తరగతి కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని పత్రిక ప్రకటనలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు గత ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాలు ఎంతోమంది కుటుంబాలకు ఉపయోగపడ్డాయని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, సంక్షేమ పథకాల విషయంలో జాప్యం చేయడం సరికాదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచే పథకాలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు నిధులు విడుదల చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "పేదల సంక్షేమ పథకాలను రాజకీయ కుట్రలకు బలి చేయొద్దు. హామీలు కాదు.. వెంటనే అమలు కావాలి. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలి" అని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున గళమెత్తి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులు దుర్మార్గం

- ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- సిఐటియు హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి నిరసన



**పరకాల టౌన్, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల పర్యటనను పురస్కరించుకుని అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మిక సంఘాల నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను తెల్లవారుజామున ఇండ్లలోకి చొరబడి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామికవాదులంతా ఖండించాలని సిఐటియు హనుమకొండ జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు, మధ్యాహ్న భోజన సంఘం జిల్లా అధ్యక్షురాలు దుర్గం రజిత, పోరెడ్డి సమ్మక్కలతో పాటు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బస్సు ఈశ్వర్‌లను ముందస్తుగా అరెస్టు చేసి, పరకాల పోలీస్ స్టేషన్ నుండి ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కనీసం మహిళలని కూడా చూడకుండా పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దుర్మార్గమని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలతో పాటు 'ప్రజాస్వామ్యాన్ని' ఏడో గ్యారంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి పర్యటనల సందర్భంగా కార్మికులను అరెస్టు చేయించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచివేయాలని చూస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పడుతుందని చక్రపాణి తీవ్రంగా హెచ్చరించారు.

## బీటెక్ విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన చెన్నారెడ్డి



**చెన్నారావుపేట, ఆగస్టు 16 ( వుదయం ప్రతినిధి )**

చెన్నారావుపేట / జల్లి (రూరల్): మండల పరిధిలోని జల్లి గ్రామం, బోడతండకు చెందిన బోడ నగేష్ అనే విద్యార్థికి హైదరాబాద్‌లోని ప్రముఖ (ఎం జి ఐ టి) కళాశాలలో బీటెక్ చదివేందుకు సీటు లభించింది. అయితే కుటుంబంలో ఉన్న ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు కొనసాగించడం భారంగా మారడంతో,

విద్యార్థి తండ్రి బోడ రవి చెన్నారావుపేట మండల పి ఏ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి గారిని సంప్రదించారు. ఈ విషయమై స్పందించిన చెన్నారెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు, విద్యార్థి చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో కీర్తిశేషులు తొగరు విజయ-గోవర్ధన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం రూ.4,000 (నాలుగు వేల రూపాయల) ఆర్థిక సాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మరియు తొగరు చెన్నారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదవత్ విజేందర్,అంబాల శ్రీనివాస్, గోద మోతిలాల్, కుర్ర మోహన్,నూనె స్వామి, మంద శంకర్, రాధారపు వీరస్వామి, యాట శరత్, ఆరే శేఖర్, భాష రవి,స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**మండల ప్రజలు తమ దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి**

**ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు**

ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్

**: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు**

**సూపర్వైజర్ నివేదిక ఆధారంగా చర్యలు**

పెద్దపల్లి, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) ఓదెల-×× అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిర్లక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు, ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు. ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ఓదెల-×× అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్‌కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం..



పెద్దపల్లి ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, స్థానిక కళాకారులకు ప్రోత్సాహమే లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శ్రీకారం చుట్టారు. ఓదెల మండలం గుంపుల గ్రామంలో ప్రభుత్వం రూ.5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని విజయరమణ రావు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు. రైతులకు అవసరమైన సేవలు, వ్యవసాయానికి సంబంధించిన సమాచారం ఒకే చోట అందుబాటులోకి రావడంతో వారికి మరింత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శివశక్తి కళా ఆర్ట్స్ మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్ విజయరమణ రావు ప్రారంభించారు. మట్టి విగ్రహాల తయారీతో స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు సంప్రదాయ కళలకు ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణహిత మట్టి విగ్రహాల వినియోగాన్ని ప్రజలు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గుంపుల గ్రామ సర్పంచ్, పెద్దపల్లి మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, సింగిల్ విండో ఛైర్మన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి సనాతన శక్తి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రసాద్ శుక్ల



శేర్లింగంపల్లి ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ లో వేంచేసియున్న శ్రీ శ్రీ శారదా పీఠ పాలిత వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ శక్తి సనాతన శక్తి కార్యక్రమం భక్తి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ గౌరవనీయులు శ్రీ శివప్రసాద్ శుక్ల హాజరైనారు, అంతేకాకుండా శ్రీ శారద పీఠాధిపతులు శ్రీ స్వరూపియానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు మరియు శ్రీ స్వాత్మానందం స్వామి హాజరై భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు మరియు యువ నాయకులు మిరియాల ప్రీతం కుటుంబ సమేతంగా తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రసాద్ శుక్ల ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు మాట్లాడుతూ సనాతన ధర్మానికి కట్టుబడి ఎన్నో మహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తున్న శారదా పీఠం ప్రతి ఒక్కరి మంచికి అవిరల కృషి చేస్తుందని ఆయన కొనియాడారు. శ్రీ శక్తి సనాతన శక్తి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ విచ్చేయటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రానున్న కాలంలో హిందూ ధర్మ అభివృద్ధికి సనాతన ధర్మ విధానానికి మేము కట్టుబడి ఉంటామని మిరియాల రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి రోడ్డును వెంటనే మరమ్మతు చేయాలి

**తేలిన ఇనుప రాడ్లతో ప్రమాదాల బారిన వాహనదారులు**

**అధికారులు స్పందించకపోతే ఆందోళనలు తప్పవు: బీజేపీ నాయకుడు బారు అరవింద్**

గజ్వేల్, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి)గజ్వేల్ – చేగుంట ప్రధాన రహదారిలోని ధర్మారెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి కింద రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని, అధికారులు వెంటనే స్పందించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదివారం బీజేపీ గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్ డిమాండ్ చేశారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని, ఇనుప రాడ్లు పైకి తేలి గుంతలమయంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చేసిన అరకొర మరమ్మతుల వల్ల మళ్లీ రోడ్డు పాత స్థానిక స్థితికే చేరుకుందని విమర్శించారు. రోడ్డుపై పైకి వచ్చిన ఇనుప రాడ్ల కారణంగా వాహనాల టైర్లు పగిలిపోవడంతో పాటు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, రైల్వే అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజల తరఫున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారం కోసం కృష్ణారావును కలిసిన పైడుమడుగు గ్రామ ప్రజలు...



కోరుట్ల ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడుమడుగు గ్రామానికి చెందిన సుమారు 50 మంది గ్రామ ప్రజలు ఆదివారం కోరుట్ల పట్టణంలో జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు తమ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను కృష్ణారావు దృష్టికి తీసుకుకెళ్లగా వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నేమిళ్ల భూమయ్య నరాల రాజశేఖర్ మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు...

## హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణం సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఆదివారం స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్యవైశ్య సంఘం నాయకులు కృష్ణారావు తిరుమల వసంత గంగాధర్ లను సన్మానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆడెపు మధు కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి చిట్ మెల్లి రంజిత్ గుప్తా ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అమీన్‌పూర్‌లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

**పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు.. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం వేడుకల సందర్భంగా..**



అమీనాపూర్ ఆగష్టు 16, వుదయం.పద్మభూషణ్, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని (22, ఆగస్టు) పురస్కరించుకుని.. తెలంగాణ బెస్ట్ జోన్ యూత్ ఫోర్స్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని సత్య స్పోర్ట్స్ అకాడమీలో రక్తదాన శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంగేటి సత్యనారాయణ మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలతో జన్మదిన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరానికి చిరంజీవి

అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సుమారుగ 300 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, మహిళా కమిషనర్ మెంబర్ శశికళ యాదవ్ రెడ్డి, మిరియాల ప్రీతం, మాజీ కౌన్సిలర్ బాశేటి కృష్ణ మహానంది శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బసెట్టి కృష్ణ, యువత, అభిమానులు మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు.

# ఈ.వి. వాహనాలతో ఖర్చు తగ్గింపు . కాలుష్యానికి చెక్...

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.......

(వూదయం )పెద్ద శంకరంపేట: ప్రతినిధి ఆగస్టు 16

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల కేంద్రంలో రాజన్న ఈవీ మోటార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వెహికల్స్ షోరూమ్‌ను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ ప్రొప్రైటర్ కనకరాజు గౌడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ. పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజలకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాలతో పోలిస్తే విద్యుత్ వాహనాల నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు, వాయువు కాలుష్యాన్ని తగ్గించడంలో ఇవి దోహదపడతాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన వ్యయాన్ని తగ్గించుకోవాలనుకునే వారికి ఎలక్ట్రిక్ వాహనాలు మంచి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగితే భవిష్యత్‌లో కాలుష్య నియంత్రణకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ప్రజలు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ పర్యావరణహిత రవాణా వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, పండరి, ఉప సర్పంచ్ చాంద్, నాయకులు దుర్గా గౌడ్, మైశా గౌడ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు.

**100 బైక్‌లతో అభిమానులు, కార్యకర్తల ర్యాలీ.**

**ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ.**





పెద్దపల్లి ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి 67వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గుజ్జుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జుల నివాసం నుంచి సుమారు 100బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ నుంచి జెండా వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం కేక్ కట్ చేసి గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి మరింతకాలం సేవలందించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, బలహీన వర్గాల హక్కుల కోసం గుజ్జుల రామకృష్ణారెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గుజ్జుల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చండూరు స్వాగత్ వైన్స్‌లో కల్తీ మద్యం కలకలం

***: నిర్వాహకుల బరితెగింపు***

***ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆశయాలకు గండి కొడుతున్న వైనం***

***ప్రశ్నిస్తే బెదిరింపులు.. అక్రమ కేసులతో వేధింపులు***

***మందు బాటిల్స్‌పై క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు.. ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తిన తీరు***

***ప్రజల ప్రాణాలతో చెలగాటం.. ఆందోళనలో స్థానికులు***




చండూరు,ఆగస్టు16 (వుదయం):మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపులను నిర్మూలించి, మద్యం మహమ్మారి నుంచి పేద కుటుంబాలను కాపాడేందుకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరంతరం శ్రమిస్తుంటే.. చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్వాగత్ వైన్స్ నిర్వాహకులు మాత్రం ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్నారు. కాసుల కక్కుర్తితో కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ సామాన్య ప్రజల ప్రాణాలతో యథేచ్ఛగా చెలగాటమాడుతున్నారు. ప్రశ్నిస్తే దౌర్జన్యాలు.. స్వాగత్ వైన్స్ ఎదురు కేసులు చండూరు పరిధిలోని స్వాగత్ మద్యం దుకాణంలో నాసిరకం, కల్తీ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైన్స్ సిబ్బంది వినియోగదారులతో తీవ్ర దురుసుగా ప్రవర్తిస్తూ, నిర్లక్ష్యపు సమాధానాలు చెబుతున్నారు. కల్తీ మద్యంపై ఆధారాలతో నిలదీసిన వారిని భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా, పోలీసులతో కుమ్మక్కై ఎదురు కేసులు బనాయిస్తున్నారనే విమర్శలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. వాటర్ బాటిళ్లపై క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల దందా,మద్యం విక్రయాల్లో జరుగుతున్న గోల్‌మాల్‌కు పరాకాష్టగా, స్వాగత్ వైన్స్‌లో వాటర్ బాటిళ్లపై కూడా ప్రభుత్వ మద్యం క్యూఆర్ కోడ్‌హో స్టిక్కర్లు దర్శనమిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ స్థాయి మోసం జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా లేక వైన్స్ వ్యాపారులతో లాలూచీ పడ్డారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రాణాలు పోయే ప్రమాదం.. తక్షణ చర్యలు అవసరం**

ఏ సమయంలో ఏ మద్యం తాగితే ఏ రోగం వస్తుందో, ఎవరి ప్రాణాలు గాల్లో కలుస్తాయోనని చండూరు ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. లైసెన్సులు ఇచ్చింది వ్యాపారం చేసుకోవడానికా లేక ప్రజల ప్రాణాలు తీయడానికా అని మున్సిపాలిటీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. స్వాగత్ వైన్స్‌పై సమగ్ర విచారణ జరిపి, కల్తీ దందాకు పాల్పడుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# శంకర్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ధర్నా

**.కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ధర్నా**

**.పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిన పథకాలను వెంటనే పునరుద్ధరించాలి: బీఆర్ఎస్**



శంకర్‌పల్లి, ఆగస్టు 16 (వుదయం) :కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ నేడు ఉదయం 9:30 గంటలకు శంకర్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సక్రమంగా అమలు కావాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ హైకోర్టు ఈ పథకాల అమలుకు సంబంధించి నాలుగు వారాలపాటు స్టే విధించిన నేపథ్యంలో, ప్రభుత్వం తన వాదనను సమర్థవంతంగా వినిపించాల్సిన అవసరం ఉందని గోవర్ధన్ రెడ్డి అన్నారు. కోర్టు ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసేందుకు తగిన సమయం ఇచ్చినప్పటికీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయపరమైన ప్రక్రియను పూర్తి చేసి పథకాల అమలుకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఇచ్చిన గడువులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు అయోమయానికి, అనిశ్చితికి గురవుతున్నారని ఆయన అన్నారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచే ఈ పథకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమ పథకాలుగా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన కౌంటర్ దాఖలు చేసి, పథకాలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాలు నిరంతరాయంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా బీఆర్ఎస్‌పై ఉందని, అందులో భాగంగానే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ఉద్యమకారులు, నిరుద్యోగ యువతీ యువకులు, పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, బీఆర్ఎస్ యువజన విభాగం సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు

## ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన రిశ్వితకు ఘన సన్మానం



కామారెడ్డి, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి):
ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఇటలీలో జరిగిన పోటీల్లో రజత పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన రిశ్విత సుంచనకోటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రిశ్వితను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతూ రజత పతకం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. రిశ్విత సాధించిన ఈ అద్భుత విజయం తెలంగాణ యువతకు, ముఖ్యంగా క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. పట్టుదల, కృషి, ప్రతిభతో అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించవచ్చని రిశ్విత నిరూపించిందని పేర్కొన్నారు. రిశ్విత భవిష్యత్తులో మరెన్నో అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని షబ్బీర్ అలీ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆమె క్రీడా ప్రస్థానంలో అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ సందర్భంగా రిశ్విత సుంచనకోట మాట్లాడుతూ, తనను సన్మానించి ప్రోత్సహించి ఆర్థిక సహాయం అందించిన షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది ప్రతిభావంతులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఐరేని సందీప్ కుమార్, సుదర్శన్, గోనె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న చెరువుల పరిరక్షణ కోసం పాదయాత్ర

– రేండ్లగూడ నుంచి మంచిర్యాలకు 65 కి.మీ నడక



జన్నారం, ఆగస్ట్ 16 (వుదయం విలేఖరి) కబ్జాకు గురవుతున్న చెరువులు, కుంటలను పరిరక్షించాలంటూ జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ చేతిలో జాతీయ జెండా పట్టుకొని, చెరువుల పరిరక్షణకు సంబంధించిన ఫ్లెక్సీని మెడలో వేసుకొని ఆదివారం పాదయాత్ర గా 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి బయలుదేరి వెళ్లాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేండ్లగూడలో కబ్జాకు గురైన అల్లంవారి చెరువుతో పాటు మండలంలోని ఇతర చెరువులు కుంటలను కాపాడాలని కోరుతూ ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. చెరువు మా జీవం.. చెరువు మా భవిష్యత్తు అంటూ చెరువుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి చెరువులను కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తానని వివరించారు. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ పలువురు మండలవాసులు మద్దతు తెలిపారు.

## ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మండల నూతన కమిటీ ఏర్పాటు





జన్నారం, ఆగస్ట్ 16 (వుదయం విలేఖరి) ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మండల అధ్యక్షులుగా కొత్తపెల్లి అశోక్ చారి ఎన్నికయ్యారు. ఈ మేరకు అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ నౌండ్ల సంతోష్ చారి నుండి నియామక పత్రం అందింది. అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ దేశి రాజ్ వెంకటేష్ చారి, కోశాధికారిగా బ్రహ్మశ్రీ కసావోజుల సత్యం చారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ చారి మాట్లాడుతూ మండలంలోని విశ్వకర్మలను ఐక్యంగా ఒక తాటిపైకి తెచ్చి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు విశ్వకర్మలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కిష్టాపూర్ కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య

నిర్మాణ గదులు, భోజన నాణ్యత పరిశీలన



జన్నారం, ఆగస్ట్ 16 (వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామ సమీపంలో గల కేజీబీవీ పాఠశాలను ఆదివారం రోజున మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న డార్మెటరీ, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని, వంట గదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆదివారం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు రావడంతో వారితో మాట్లాడి విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీవాణి, ఎంఈఓ బాణావత్ రాజేందర్, సర్పంచ్ వాసాల నరేష్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కుమార్తె జొనిట--దాస్ వివాహ విందుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**వధూవరులకు ఆశీస్సులు అందించిన ముఖ్యమంత్రి**
**ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఘన స్వాగతం**



నిజాంసాగర్ ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, తోట అర్చన దంపతుల కుమార్తె జొనిట, దాస్‌ల వివాహ విందు కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిచ్కుంద మండల కేంద్రంలోని డీబీఎల్ కందర్‌పల్లి రోడ్డులో ఉన్న కళాశాల మైదానంలో వివాహ విందు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ విందు సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన

***డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్***
***నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష***

నిజాంసాగర్, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రానికి చెందిన చందా అశోక్ కుమార్ గుప్త, చందా సునంద దంపతుల కుమారుడు శరత్ కుమార్, వైష్ణవి వివాహం ఆదివారం పిట్లంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కలకాలం అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం గోర్గల్ గ్రామానికి చెందిన మరో వివాహ వేడుకలోనూ ఏలే మల్లికార్జున్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షించారు. రెండు వివాహ వేడుకల్లోనూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆయన నూతన దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలకు హాజరై



నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏలే మల్లికార్జున్‌కు కుటుంబ సభ్యులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ అంజయ్య, కొండ అనిల్ సెట్, చందా ప్రవీణ్ కుమార్, గోలి రమేష్, గోలి లక్ష్మణ్, చాకలి సాయిలు, గైని దత్తు, ముజీబ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# 33వ వార్డులో జీరో వేస్ట్ వార్డు పై అవగాహన...

***మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత***
***కమిషనర్ వి రాఘవేంద్ర***
***స్థానిక వార్డు కౌన్సిలర్ లు పాల్గొని తడి పొడి శానిటరీ ప్రమాదకర చెత్తపై ప్రజలకు అవగాహన...***



కోరుట్ల ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి) పట్టణాన్ని స్వచ్ఛంగా ఆరోగ్యకరంగా మార్చడమే లక్ష్యంగా కోరుట్ల పురపాలక సంఘంలో చెత్త విభజనపై (ఎస్ డబ్ల్యూ ఎం 2026) రూల్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డు లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర స్థానిక వార్డు కౌన్సిలర్ తో కలిసి వీధివీధినా పర్యటించారు ఈ సందర్భంగా వారు వార్డులోని ప్రజల వద్దకు వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా విభజించాల్సిన అవసరాన్ని వివరించారు తడి చెత్త వంటగది వ్యర్థాలు మిగిలిన ఆహారం పండ్ల తొక్కలు పొడి చెత్త ప్లాస్టిక్ కాగితాలు గాజు ముక్కలు డబ్బాలు శానిటరీ చెత్త వాడిన శానిటరీ ప్యాడ్లు డైపర్లు ప్రత్యేక ప్రమాదకర చెత్త ఎలక్ట్రానిక్ వస్తువులు పెయింట్ డబ్బాలు మందుల సీసాలు బ్యాటరీలు వీటిని వేర్వేరుగా ఉంచి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ కోరుట్ల పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇంటి వద్దనే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుధ్య నిర్వహణ సులభతరం కావడం తో పాటు అంటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఆమె తెలిపారు అనంతరం మున్సిపల్ కమిషనర్ వి రాఘవేంద్ర మాట్లాడుతూ జీరో వేస్ట్ వార్డులో వంద శాతం చెత్త విభజన జరగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు శానిటరీ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాధితున్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్ ఆగస్టు 16 (వుదయం విలేకరి) మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన బర్ల మల్లేశం అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు చిట్టాపూర్ గ్రామంలో గల మల్లేశం స్వగృహానికి వెళ్లి మల్లేశం ను పరామర్శించారు మల్లేశం త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ పరామర్శలో స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లాల రాజేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్తపెల్లి రాజారెడ్డి మాజీ సిడిసి చైర్మన్ కంది బుచ్చిరెడ్డి వార్డు సభ్యులు ఇట్టేడి శంకర్ కొత్తపెల్లి రాజేందర్ బాలసాని లక్ష్మీనారాయణ మాజీ వార్డు సభ్యురాలు దాసరి గంగు కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 3వ సారి ఉత్తమ ఆశాగా పార్వతి.



బెజ్జూర్ (వుదయం ప్రతినిధి ) బెజ్జూర్ మండలం ఎలకపల్లి గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త ఆయిల్ల పార్వతి సేవలను గుర్తించి వరుసగా మూడోసారి ఉత్తమ ఆశా కార్యకర్తగా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నాగేందర్ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని ఆశా కార్యకర్త ఆయిల్ల పార్వతికి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
మూడుసార్లు ఉత్తమ ఆశా వర్కర్ గా ప్రశంస పత్రం అందుకోవడం అభినందనీయమని జిల్లా వైద్యాధికారి అన్నారు. పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుందని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆశా వర్కర్ పార్వతి కృషి అభినందనీయమని అన్నారు. ఆశ పార్వతిని అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. తన సేవలను గుర్తించి ప్రభుత్వం మూడవసారి ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందజేయడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.



బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి )బెజ్జూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు పంపిణీ చేయడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు.
ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పార్టీలకతీతంగా నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు గుర్రపు శ్రీనివాస జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు**



నిజాంసాగర్, ఆగస్టు 16 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుర్రపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఆదివారం గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గుర్రపు శ్రీనివాస్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుర్రపు శ్రీనివాస్ గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని గుర్రపు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# చవితి పర్వదినం పల్లకి సేవ...

***స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం...***
***ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ...***



జగిత్యాల ఆగస్ట 16 (వుదయం ప్రతినిధి) భానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం సూర్య భగవానుని విశిష్టత ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మానుభవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉందని తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానుకి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవ నిర్వహించారు అనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేపట్టారు అనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈకార్యక్రమంలోలిఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్ కోశాధికారి గోపి స్వాతి భారతాల రాజసాగర్ పెద్ది శ్రీనివాస్ ప్రవీణ్ కుమార్ సత్యనారాయణ వేముల హరికృష్ణ రూప రుచిత ఆనంది శుభాష్ ఎలిమేల సత్యనారాయణ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు